

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

17 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# రాష్ట్రానికి రూ.10లక్షల కోట్లు ఇచ్చాం



- మరో రూ.10 లక్షల కోట్ల రుణ సాయం
- కేంద్ర మంత్రిగా ఏం చేశానో చర్చకు సిద్ధం
- నాసిరకం ఉక్కు వల్లే బయ్యారంలో.. ఫ్యాక్టరీ పెట్టలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టీకరణ

**వరంగల్-నవభూమిబ్యూరో:** 'కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర మంత్రిగా తెలంగాణ అభివృద్ధికి రూ.10లక్షల కోట్లు తీసుకువచ్చాను. మరో రూ.10లక్షల కోట్ల రుణాలను రాష్ట్రానికి ఇప్పించాను. కేంద్ర మంత్రిగా ఏం చేయలేదని చెప్పే వాళ్లు దమ్ముంటే బహిరంగ చర్చ పెట్టండి.. నేను సిద్ధంగా ఉన్నా..' అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. ఆదివారం హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'రూ.7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఫ్యాక్టరీని ప్రారంభించాం. రూ.816కోట్లతో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించాం. రూ.1.35లక్షల కోట్లతో రాష్ట్రంలో జాతీయ రహదారులను నిర్మించాం. మరో రూ.80వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ కోసం రూ.7,500కోట్లు వెచ్చించాం. ట్రైబల్ వర్సిటీ కోసం 1,000కోట్లు ఇచ్చాం. ఇలా పదేళ్లలో అనేక అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు ఇచ్చింది. బయ్యారంలో నాసిరకం ఉక్కు ఉండటం వల్లే ఫ్యాక్టరీ పెట్టలేకపోయాం. కేంద్రం ఫ్యాక్టరీ పెట్టకుంటే తామే.. పెడతామని 2018 ఎన్నికల్లో చెప్పిన కేసీఆర్.. ఆ పని ఎందుకు చేయలేదో చెప్పాలి..?" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనను బీజేపీ సమర్థిస్తుందని కిషన్‌రెడ్డి తెలిపారు. అయితే పూర్తి స్థాయిలో కులగణన చేయలేదని, కులగణన మొత్తం తప్పుల తడకగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఒక్క బీసీ సంఘం కూడా కులగణనను సమర్థించటం లేదని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై మొదట రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీసీ గణన పూర్తి చేసి, బీసీ సంఘాలను ఒప్పించి కేంద్రానికి బిల్లు పంపిస్తే, దాని ఆమోదానికి ప్రధానిని ఒప్పిస్తామని తెలిపారు. మోదీ కులంపై మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. ముందు రాహుల్‌గాంధీ కులం చెప్పాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయటం లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎసపైన వచ్చిన వ్యతిరేకత.. 12 నెలల్లోనే కాంగ్రెసపై వచ్చిందన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతీవారం ఏదో ఒక సమస్యను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీవారం ఢిల్లీకి వెళ్లి హాజరు వేసుకునే సీఎం దేశంలో ఒక్క రేవంత్‌రెడ్డేనని విమర్శించారు. తెలంగాణలో జరుగుతున్న రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# పట్టపగలే ఒకని దారుణ హత్య

- ఓ వ్యక్తిని నడి రోడ్డుపై కత్తులతో దారుణం చంపారు
- తాగిన మైకంలో తల్లిని ఇబ్బందులు పెడుతుండటంతో అన్నను చంపిన తమ్ముడు




**మేడ్చల్- ఫిబ్రవరి (నవభూమి ప్రతినిధి)**మేడ్చల్ జాతీయ రహదారి బస్ డిపో ఎదుట దారుణ హత్య జరిగింది.. హత్యకు గురైన వ్యక్తి ఉమేష్(30) ను అతని సోదరుడు మరో వ్యక్తితో కలిసి కత్తితో పొడిచి, చంపాడు. కుటుంబ కలహాల కారణంగా ఈ దారుణానికి ఒడిగట్టినట్టు సమాచారం. కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి చెందిన ఉమేష్ కుటుంబం లేబర్ వృత్తి చేసుకుంటూ మేడ్చల్‌లో నివాసం ఉంటున్నారు ఉమేష్ రోజు మద్యం సేవిస్తూ తన తల్లితో గొడవపడేవాడు ఎన్నిసార్లు వద్దని వారించిన ఉమేష్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో విసుగు చెందిన తమ్ముడు రాజేష్ వాళ్ల కజిన్ లక్ష్మణ్‌తో కలిసి ఈరోజు మేడ్చల్లో నడిరోడ్డుపై కత్తులతో నరికి హత్య చేశారని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు



మద్యానికి బానిసై కుటుంబ సభ్యులపై వేధింపులకు పాల్పడుతుండడంపై విసిగిపోయిన అతని తమ్ముడు హత్యకు పూనుకున్నట్టు మేడ్చల్ ఏ.సి.పి శ్రీనివాసరెడ్డి తెలిపారు.తెలిపారు.ఈ కేసును మేడ్చల్ పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అధికారుల తీరుపై సంతృప్తి లేదు:సీఎం

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారులు మంచీ చెడులపై సలహా చెప్పేవిధంగా ఉండాలని, రాజకీయ నేతలు ఇస్తున్న ఆదేశాల్లో తప్పొప్పులను ఎత్తి చూపాలని అన్నారు. కానీ, నేటి అధికారుల్లో ఈ వైఖరి కరువైందని, ఒక తప్పు చేయ మంటే.. మూడు తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నానని వ్యాఖ్యానించా రు. సమాజానికి ఇది మంచిది కాదన్నారు. ఆదివారం మాజీ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు రచించిన 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత అధికారుల వ్యవహారశైలి పట్ల తాను ఏమాత్రం సంతోషంగా లేనన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం మానేశారని, ఏసీ అనేది జబ్బేమోననిపిస్తోం దని అన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడే ప్రజా సమస్యలు అర్థమవుతాయని, ఆఫీసుల్లో కూర్చుంటే ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభమైన తన రాజకీయ పయనంలో చాలావరకు ప్రతిపక్షంలోనే ఉన్నానన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



**చేగుంట ఫిబ్రవరి 17 నవ భూమి** చేగుంట.. చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తడుపునూరి నాగరాజు ద్వితీయ కుమారుడు టి కుష్వంత్, తనుజ ల వివాహము వేములవాడ వాసవి ఆర్యవైశ్య సత్రంలో జరిగింది. వివాహ వేడుకల్లో వేములవాడ శాసనసభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అయిత పరంజ్యోతి, చేగుంట సొసైటీ డైరెక్టర్ రఘురాములు, నమస్తే తెలంగాణ విలేకరి చలపతి, ఆంధ్రజ్యోతి విలేఖరి సుధాకర్, నవభూమి విలేకరి ఎల్లం,రామలింగం తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో కబడ్డీ పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేత

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 16 (నవభూమి):** భీమారం మండల కేంద్రం లో సేవాలాల్ సేన మరియు బజరంగ్ దళ్ యువత ఆధ్వర్యంలో భీమారం మండలం బూరుగుపల్లి గ్రామం లో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలో భాగంగా జిల్లా లెవల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించగా మొదటి బహుమతి గా కాటారం టీం సాధించగా మొదటి బహుమతి 15000/- రూపాయలు 2వ బహుమతి గా బూరుగుపల్లి నుండి సేవాలాల్ టీం సాధించగా వారికి 10000/- రూపాయలు ఆర్ కే ఫౌండేషన్ చైర్మన్ భూక్య రాజ్ కుమార్ నాయక్ మరియు సిఐ శ్రీనివాస్, దుస్సా అరవింద్, కాటం సురేష్, ఎంపీటీసీ శ్రీనివాస్ ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బూరుగుపల్లి సర్పంచ్ వడ్ల కొండ రమాదేవి తిరుపతి బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు భూక్య రాజే నాయక్, పాడి అగ్రికల్చర్ సొసైటీ డైరెక్టర్ పానుగంటి లక్ష్మణ్, కో అప్షన్ సభ్యులు బాబర్ ఖాన్, భూక్య రాజు, బీఆర్ఎస్ నాయకులు భూక్యా బలరాం నాయక్, రమేష్, దారావత్ రాజు నాయక్, యువత గుగులోత్ శేఖర్, భూక్య మనోజ్, వంశీ తదితరులు పాలుగోన్నారు





# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

- 5 రోజులపాటు వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు
- స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పిస్తున్న భక్తులు (ప్రజా ప్రతినిధులు)
- 3 గ్రామాల సరిహద్దులో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ కళ్యాణంలో పాల్గొన్న పలు గ్రామాల ప్రజలు





**చేగుంట ఫిబ్రవరి 16 నవభూమి :-** చేగుంట మండలం బి కొండాపూర్ సింగరాయగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి 65వ వార్షికోత్సవ వేడుకలు మూడవరోజు స్వామివారి కళ్యాణం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వేదమంత్రోత్సవములతో స్వామి వారి కళ్యాణమా గ్రామ ప్రముఖులు, భక్తులు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆదివారం ఉదయం మహా పూర్ణాహుతి , కుంభ ప్రోక్షణ స్వామి వారి ఎదుర్కోలు, బలిహారం, కార్యక్రమాలు నిర్వహించారు .

చేగుంట మండల ప్రజల తో పాటు దుబ్బాక, రామాయంపేట, మీ దొడ్డి, మండలాల ప్రజలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరకు శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన ను శాలువాతో సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తోట రమేష్, అయిత పరంజ్యోతి, వడ్ల నవీన్, మాజీ ప్రవీణ రాజిరెడ్డి, సర్పంచులు బాల్ నర్సింలు, భాస్కర్, ,బూర్గుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి, నవీన్ , శ్రీకాంత్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రదాత మాజీ ముఖ్యమంత్రివర్యులు

# కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కత్తి కార్తిక గౌడ్





**చేగుంట ఫిబ్రవరి 17 నవభూమి:-**కేసీఆర్ కు వృక్షార్చన - తెలంగాణ తొలి ముఖ్యమంత్రికి మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన పిల్లలు,మహిళలు... దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సామాజిక పరివర్తనకు నాంది పలుకుతున్నాయి. ఆమె చేపట్టే నిరంతర కార్యక్రమాలు మహిళా శక్తి కి కొత్త దారులు చూపిస్తున్నాయి.నిత్యం ప్రజల్లో ఉండే ఆమె ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. కార్తిక తోబుట్టు ఆడపిల్ల బరువు కాదు .. ఆడపిల్ల బహుమానం అంటూ దుబ్బాక నియోజవర్గంలో ఏ ఇంట్లో ఆడపిల్ల జన్మించినా నా తోబుట్టువే అనే భావనతో జన్మించిన ఆడబిడ్డకు కత్తి కార్తిక ఫౌండేషన్ ద్వారా 5000/- రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందిస్తూ..."కార్తీక తోబుట్టు"తో మన ఇంటి పెద్ద ఆడబిడ్డాయి నిలుస్తోంది మన కార్తీక...ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంట్లో ఆనందం చూడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ఎన్నో కుటుంబాల్లో నవ్వులు పండిస్తుంది. ఈ తోబుట్టువు కార్యక్రమం ఆడపిల్లల జననం పట్ల సానుకూల దృక్పథాన్ని ప్రోత్సహిస్తూ, సమాజంలో మార్పును తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్ల పుట్టుకను సంతోషంగా జరుపుకునే సందేశాన్ని ప్రజల్లో వ్యాప్తి చేస్తున్నారామె.తోబుట్టువు కార్యక్రమం ద్వారా వందల మందికి లబ్ధి చేకూర్చి వారి ఆనందానికి కత్తి కార్తీక గౌడ్ కారణమయ్యారు. అంతేకాక కెసిఆర్ స్ఫూర్తితో లిమా ఇంటి మహాలక్ష్మిలి అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించి నియోజకవర్గంలోని గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ తో పాటుగా చీర, సారె తో శ్రీమంతం చేసి మహిళల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. ఇది కేవలం బహుమతి కాదని, మహిళా శక్తిని గౌరవించే ఆలోచన అని నిరూపిస్తున్నారామె.గర్భిణీ స్త్రీలకు ఈ న్యూట్రిషన్ కిట్లతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే తల్లికి ప్రసవ సమయంలో బలంగా ఉండాలని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలని పండింటి బిడ్డ క్షేమంగా ప్రసవించాలని ఈ కార్యక్రమం ఒక గట్టి సంకల్పంతో చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం మహిళలకు మానసికంగా ప్రోత్సాహాన్ని అందించడమే కాకుండా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నంగా నిలుస్తోందని కత్తి కార్తీక గౌడ్ అభిప్రాయపడుతున్నారు.కెసిఆర్ కు వృక్షార్చన తెలంగాణ రాష్ట్ర సాధకుడు,తెలంగాణ ప్రజల గుండె చప్పుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వృక్షార్చన కార్యక్రమాన్ని అప్రతిహతంగా చేపట్టారు. కత్తి కార్తిక ఫౌండేషన్ చేపట్టే కార్యక్రమాలైన కార్తీక అక్క తోబుట్టు ద్వారా 5000 రూపాయల ఫిక్స్ డిపాజిట్ అందుకున్న పిల్లలు ఇప్పుడు వాళ్లకి రెండు సంవత్సరాలు మూడు సంవత్సరాలు వచ్చాయి. ఆ చిన్నారులతో మూడు మొక్కలు వాళ్ళ ఇంటి ప్రాంగణం వద్ద నటించడం జరిగింది. అలాగే లి"మా ఇంటి మహాలక్ష్మి"లి కార్యక్రమం ద్వారా న్యూట్రిషన్ కిట్లు అందుకున్న గర్భిణీ స్త్రీలకు చిన్న చిన్న పాపలు జన్మించడం జరిగింది. ఆ తల్లి పిల్లలు క్షేమంగా,ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేస్తూ కెసిఆర్ చల్లగా ఉండాలని వారు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేశారు. కెసిఆర్ స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు చేపడుతూ కెసిఆర్ బాటలో నడుస్తున్న కత్తి కార్తీక గౌడ్ ఆయన జన్మదినం అందరిలా కాకుండా మరింత ప్రత్యేకంగా నిలవాలనే ఆలోచనతో ఆమె తన ద్వారా వారిచే మొక్కలు నాటించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు ఇచ్చిన ఆదేశాలనుసారం తమ అభిమాన నాయకుడు జన్మదినాన్ని ప్రత్యేకంగా చేపట్టి కెసిఆర్ కు వృక్ష నిరాజనన్ని అందించారు. కత్తి కార్తీక గౌడ్ ఇచ్చిన పిలుపుతో చిన్నారులు మహిళలు నుండి వృద్ధుల వరకు మేము సైతం అంటూ మొక్కలు నాటి కేసీఆర్ పై తమ ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, సమాజ శ్రేయస్సుకు కర్తవ్యబద్ధంగా నిలుస్తున్న కత్తి కార్తీక గౌడ్ ప్రజల హృదయాల్లో నిలిచిపోతున్నారు. కేసీఆర్ పై అభిమానంతో ఆయన స్ఫూర్తితో చేపడుతున్నని కత్తి కార్తీక గౌడ్ పేర్కొన్నారు.

# పిఎసిఎస్ అధ్యక్షుల పదవీకాలం పెంపుపై అనుమోలు హర్షం



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 16 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల పదవీకాలం ఆరు నెలలు పొడిగించడంతో అయ్యవారి గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తు హర్షం వ్యక్తం చేశారు. ప్రాథమిక సహకార సంఘాలకాల పరిమితి పూర్తి కావడంతో ప్రభుత్వ నిర్ణయంతో మరో ఆరు నెలలు పొడిగింపునకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఉత్తర్వులు జారీ చేయడంతో తమ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయశాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకరాలకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.తమకు రైతులకు సేవ చేసే అవకాశం మరో ఆరు నెలలు ప్రభుత్వం పొడిగించినందుకు సంతోషంగా ఉందన్నారు·

# కిన్నెరసాని యానంబైలు సిపిఐ గ్రామ శాఖల మహాసభలు విజయవంతం





**పాల్వంచ ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని కిన్నెరసాని, యానంబైలు గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖ మహాసభలు కొంగర అప్పారావు, వడ్డే వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ సభలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ పథకాలు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ద్వారా అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. అలాగే రోడ్లు, మంచినీరు సౌకర్యాలు లేని గ్రామాలకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తామన్నారు. మహాసభల సందర్భంగా కిన్నెరసాని గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 10 కుటుంబాల వారు సిపిఐ పార్టీలో చేరారు. వారికి ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్ర రావు శాలువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం కిన్నెరసాని గ్రామంలో 17 మందితో, యానంబైలు గ్రామంలో 15 మందితో నూతన కమిటీలు ఎన్నుకున్నారు. కిన్నెరసాని గ్రామ కమిటీ కార్యదర్శిగా ఎస్ కె ఖాసిం, సహాయ కార్యదర్శిగా శెట్టిపల్లి లక్ష్మణరావు, యానంబైలు గ్రామ కమిటీ కార్యదర్శిగా వడ్డే కిరణ్, సహాయ కార్యదర్శిగా అల్లె నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, పార్టీ నాయకులు నిమ్మల రాంబాబు, యస్ విజయ్ కుమార్, పెద్దబోయిన సుభద్ర, గుమ్మడి లక్ష్మి, గద్దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యుసి రద్దు అయ్యేంతవరకు పోరాటం చేస్తాం

## ■ బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్యారావు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:**-ఈడబ్ల్యుసి రద్దు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని పోరాటం బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్యారావు పిలుపునిచ్చారు.ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో మంచిర్యాల జిల్లా బిసి బాంధవుల ఆధ్వర్యంలో బీసీ బాంధవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్నీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్య రావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యు ఎస్ పేరట 10 రిజర్వేషన్ కల్పించి బీసీ సమాజానికి అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ బీసీ పేరిట 10 శాతం ముస్లింలను బీసీలలో చేర్చిందని అన్నారు. దీనివల్ల బీసీలకు రాజకీయంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సర్పంచులుగా వార్డు మెంబర్లుగా బిసి ల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ




కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, డాక్టర్ రఘునందన్, కరుణ శ్రీధర్, తులా మధు,బెల్లం కొండ మురళి,రంగు రాజెశం, గాండ్ల తెలీకుల జిల్లా అధ్యక్షులు గాండ్ల హరిప్రసాద్, సంపత్ యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు భూపల్లి చంద్రశేఖర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నారం కనకయ్య, బీసీ సమాజ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మల్లికార్జున్,పొట్టేల మల్లేష్, కర్ణ కంటి రవీందర్ ఆకుతోట పద్మావతి, రోడ్డ స్వర్ణలత చెన్నూర్ ఉమాదేవి, పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు

**మెదక్ నవభూమి ప్రతినిధి :** మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పసుపులేరు ఒడ్డున ఉన్న శ్రీ మాత రేణుక ఎల్లమ్మ 31వ వార్షికోత్సవం ను పురస్కరించుకుని ఆదివారం ఆటోనగర్ లో గల మాత నల్లపోచమ్మ ,గట్టమ్మకు,ముత్యాలమ్మ, బొరంచమ్మకు మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వ హించారు.ఈ బోనాల ఊరేగింపు నవాపేట్, పిట్లంబేస్, ఫతేనగర్, దయరా, నర్సఖేడ్ ,కొలిగడ్డ, వెంకట్రావు నగర్, ఆయా ప్రాంతల నుంచి వచ్చిన మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు.అంతకు ముందు మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం తో పాటు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో లో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఆరేళ్ళ విద్యాధర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్, సం ఘం భాద్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు సిద్దిరాములు గౌడ్ ,మదూరి కృష్ణ గౌడ్ ,జనార్దన్ గౌడ్ ,అశోక్ గౌడ్, నాగరాజు గౌడ్, , ముత్యం గౌడ్, అశోక్ గౌడ్,ఆంజనేయులు గౌడ్, వెంకట్ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.









# జమలాపురంలో ఘనంగా శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు





**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 16 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని ఎస్టి (బంజారా) కాలనీలో శ్రీసంత్ సేవాలాల్ మందిర ప్రాంగణం నందు ఆదివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను సేవాలాల్ కమిటీ నాయకుడు భూక్య బాలాజీ ఆధ్వర్యంలో తండావాసులు ఘనంగా నిర్వహించారు.కాలనీవాసులు సేవాలాల్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి తమ ఆరాధ్య దైవానికి భక్తి శ్రద్ధలతో పూజా కార్య క్రమాలు నిర్వహించారు.మహిళలు పొంగళ్ళు చేసి నివేదన చేశారు.యువకులు డీజే లు ఏర్పాటుచేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జాతికి చేసిన సేవలను పలువురు కొనియాడారు.బాలాజీ మాట్లాడుతూ శనివారం జరగవలసిన కార్యక్రమం తండాలో వ్యక్తి మృతి చెందడంతో ఆదివారం నిర్వహించినట్లు తెలిపారు.తండాలోని ప్రజలందరూ సన్మార్గంలో నడుచుకోవాలని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని జాతి హక్కుల కోసం పనిచేయాలన్నారు. జమలాపురం ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయం త్వరలో పూర్తి కానున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడ్ బాలాజీ,గూగులోతు బాలు, వీరన్న,భూక్యవెంకీ,ధరావత్ గోపి, నూనవత్ లక్ష్మణుడు,కుమార స్వామి, భూక్య వెంకన్న,రవి,గాంధీ,బానావత్ శివ,భుఖ్య శ్రీను,ధరావత్ వెంక,తదితర తండా యువకులు పాల్గొన్నారు